


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## అలజడులు ఉపేక్షించం



ఫలితాల తర్వాత ర్యాలీలు వద్దు - సీఈవో మీనా

2



## కన్యాకుమారిలో ప్రధాని మోదీ ధ్యానం

సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగియడంతో ప్రధాని నరేంద్రమోదీ కన్యాకుమారి చేరుకున్నారు. 1892లో స్వామి వివేకానంద ధ్యానం చేసిన రాక్ మెమోరియల్‌లో కొన్ని గంటలపాటు ధ్యానముద్రలో కూర్చోడానికి ఉపక్రమిస్తున్నారు. 2019 ఎన్నికల ముగింపు సమయంలోనూ కేదార్‌నాథ్ గుహలో నరేంద్రమోదీ ధ్యానంలో కూర్చోవడం తెలిసిందే.

5

# పలకరించిన నైరుతి

- కేరళ, ఈశాన్య రాష్ట్రాలను ఒకేసారి తాకిన రుతుపవనాలు
- మంచి వర్షాలుంటాయన్న ఐఎండీ



వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు దేశ ప్రధాన భూభాగంలోకి ప్రవేశించాయంటూ భారత వాతావరణ శాఖ ప్రజలకు తీపి కబురు చెప్పింది. మొన్నటి రేమాల్ తుపాను కారణంగా వాతావరణంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో లక్షద్వీప్, కేరళ, ఈశాన్య రాష్ట్రాలను నైరుతి రుతుపవనాలు ఒకేసారి తాకడం అరుదైన ఘట్టంగా ఐఎండీ అభివర్ణించింది. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ ప్రకటన.. నవ్యాంధ్ర ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అంతకంతకూ పెరుగుతోన్న ఉష్ణోగ్రతలతో రాష్ట్రవాసులూ అల్లాడిపోవడం తెలిసిందే. ఇదిలావుంటే, తెలుగుదేశం అభిమానులు నైరుతి రుతుపవనాల రాకను శుభసూచకంగా అభివర్ణిస్తున్నారు. జూన్ 4వ తేదీకి రుతుపవనాలు ఆంధ్రను తాకి వాతావరణాన్ని చల్లబర్చే సమయానికి.. కూటమి గెలుపు వార్తలతో రాష్ట్రానికి కొత్త జవసత్వాలు వచ్చినట్టేనంటూ అభిమానాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈసారి మంచి వర్షాలు ఉంటాయన్న ఐఎండీ ప్రకటన.. కూటమి గెలుపుతో... రాష్ట్రం సుభిక్షం దిశగా పయనించడం ఖాయమన్న ఆనందం రాష్ట్రవాసుల్లో కనిపిస్తోంది.

- వివరాలు 10 లో..

# వీళ్లే.. సీఎస్ బినామీలు!



ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డిపై జనసేన నేత మూర్తియాదవ్ గురువారం మరోసారి సంచలన అభియోగాలు చేశారు. జవహర్‌రెడ్డి తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన కాలం నుంచీ ఎవరెవరు బినామీలుగా ఉన్నారో పేర్లను బయట పెడుతూ.. భూకుంభకోణం విషయంలో ఇప్పటికీ తన ఆరోపణలకు కట్టుబడే ఉన్నానన్నారు. ఏ జీవో (596) అడ్డుపెట్టుకుని అసైన్డ్ భూముల కైంకర్యం ప్రణాళిక అమలు చేస్తున్నారో.. ఆ జీవోను రద్దు చేస్తే మొత్తం బండారం బయటికొస్తుందన్నారు. బినామీల ద్వారా వందల ఎకరాల భూములు కాజేశారనే ఆరోపణలను రుజువు చేసేందుకు సిద్ధమన్నారు. సీఎస్ లీగల్ నోటీసులకు భయపడేదే లేదని, అన్నవరం సమీపంలోని ఏ1 హోటల్ అధినేత చోద్రాజు సత్య కృష్ణంరాజు, విశాఖకు చెందిన రియల్టర్ పేరిచర్ల శ్రీనివాసరాజు జవహర్ రెడ్డికి బినామీలుగా ప్రకటించారు.సూర్రెడ్డి త్రిలోక్.. జవహర్‌రెడ్డి వ్యవహారాలకు బ్రోకర్ అన్నారు.

- పూర్తి కథనం 2లో..

## పొలిటికల్ పెన్‌కౌంటర్



జగన్ అడుక్కున్న ఒక్క ఛాన్స్ గడువు నేటితో పూర్తైంది. వైసీపీకి వ్యతిరేకంగా భారీ పోలింగ్ సాగిందంటూ ఆంధ్రావని మొత్తం కోడై కూస్తున్నా.. దేవుడి దయతో మళ్లీ వస్తున్నామంటూ పాచి మాటనే జగన్ ట్వీటు చేయడం విడ్డూరమే!

నేటితోన ఎక్స్'పైరీ
డేటుకొచ్చె 'ఒక్క ఛాన్సు'!
విధ్వంసం బారినుంచి
నవ్యాంధ్రకు భలేఛాన్స్!!

తా చేసిన ఒకతప్పుకు
అనుభవించె ఆంధ్రులంత!
చంద్రబాబు పాలనలో
ఎదగగలరు అవని అంత!!

ఐదేళ్లుగ సాగిందీ
జగనాసుర పగ'పాలన!
పాతికేళ్లు వెనక్కిపోయె
ఆంధ్ర రాష్ట్ర సర్వేజన!

ఫ్యానుగాలి వీస్తోందని
ముసిముసిగా జగను ట్వీటు!
ప్రతినవ్వుగ రాష్ట్రజనం
పరాభవం తప్పదంటు!!

-మహాదేవ

# వైసీపీకి ఈసీ షాక్!

- పోస్టల్ బ్యాలెట్లపై నిర్ణయం పునరుద్ధాటన
- ఉద్యోగులిచ్చిన డిక్లరేషన్‌పై గజిటెడ్ అధికారి సంతకం చాలు
- సీలు లేకున్నా ఓటు చెల్లుబాటే




4

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాల మరో నాలుగు రోజులు దూరం ఉండగా.. అధికార వైసీపీకి ఎన్నికల కమిషన్ ఊహించని ఝలక్ ఇచ్చింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై వైసీపీ వ్యక్తం చేసిన అభ్యంతరాలను కొట్టిపారేసింది. పాలకపక్షం లేవనెత్తిన అనుమానాలపై ఈసీ ఘాటుగా ప్రతిస్పందిస్తూ.. పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారంలో ఈసీ తీసుకున్న నిర్ణయాలే ఫైనల్ అంటూ స్పష్టతనిచ్చింది. ఉద్యోగులిచ్చిన డిక్లరేషన్‌పై గజిటెడ్ అధికారి సంతకముంటే.. ఆ ఓటు చెల్లుబాటుకు అర్హమేనంటూ నిబంధనలను పునరుద్ఘాటించింది. పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి ఈసీ నిర్ణయాలపై రాద్ధాంతం సృష్టించడం ద్వారా కౌంటింగ్ ప్రక్రియలో రగడ సృష్టించేందుకు పాలకపక్షం వైసీపీ వేసుకున్న ప్రణాళిక దీంతో నీరుగారిపోయిందని తెలుగుదేశం వ్యాఖ్యానించింది. పోస్టల్ బ్యాలెట్లు అనూహ్యంగా పెరగడం, మెజారిటీ ఓట్లు కూటమివైపు మొగ్గుచూపడంలాంటి పరిణామాలను వైసీపీ జీర్ణించుకోలేకపోతోంది.

## పార్టీ అండగా ఉంటుంది



పిన్నెల్లి బాధితుడికి చంద్రబాబు భరోసా

3

## నరసరావుపేట జైలు కిక్కిరిసిపోతోంది..



4

- 1200 మందిని అరెస్టు చేశాం..
- ఫ్యాక్షన్ ప్రాంతాలుగా పేరుబడటం అవసరమా?
- కౌంటింగ్ పూర్తయ్యే వరకూ బయటకు రావొద్దు
- పోలీస్ మీట్‌లో ఎస్పీ గార్గ్

## కౌంటింగ్ హింసకు వైసీపీ కుట్ర

- తేటతెల్లం చేస్తున్న సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు
- నిబంధనలు అతిక్రమించమనడం దేనికి సంకేతం?
- తెలుగుదేశం మాజీ మంత్రి దేవినేని ఉమ ప్రశ్న
- జగన్ లండన్‌లో టీవీలు బద్దలుకొడుతున్నాడంటూ ఎద్దేవా



4

"హింసను ప్రేరేపించేవిధంగా నియమావళిని ఉల్లంఘించి ప్రకటనలు చేస్తున్న సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డిని తక్షణం అరెస్ట్ చేయాలని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించే వాళ్లు కౌటింగ్ ఏజెంట్లుగా తమకు అవసరం లేదని సజ్జల చేసిన కౌంటింగ్ వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు."

## ముగిసిన ప్రచార హోరు!

అఖరి విడత ఎన్నికల ప్రచారానికి తెరపడింది. పోలింగ్ జరగనున్న 57 లోక్‌సభ స్థానాల్లో మైక్‌లు మూగవోయాయి. ప్రచార రథాలు నిలిచిపోయాయి. హెలికాప్టర్లు, విమానాలు కిందికి దిగాయి. నేతల ప్రసంగాలు ఆగిపోయాయి. వెరసి గురువారం సాయంత్రానికి దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచార హోరు ముగిసిపోయింది. 18వ సార్వత్రిక ఎన్నికల్లో 57 రోజులుగా ఎన్నికల ప్రచారాలతో



మార్మోగిన భారతావనిని ఒక్కసారిగా రాజకీయ నిశ్శబ్దం ఆవరించింది. ప్రధాని మోదీ పంజాబ్ హోషియాపూర్‌లో ప్రచారం ముగించుకుని.. భగవతి అమ్మన్ దర్శనానికి కన్యాకుమారి చేరుకున్నారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మీసా భారతి పోటీ చేస్తున్న పాటలీ పుత్ర, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ బంధువు అభిషేక్ బెనర్జీ పోటీ చేస్తున్న డందం లోక్‌సభ నియోజకవర్గం సహా 57 సెగ్మెంట్లు పోలింగుకు సిద్ధమయ్యాయి. అఖరి అంకంలో భాగంగా ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతమైన చండీఘడ్ సహా మొత్తం 57 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ పూర్తైతే.. 543 లోక్‌సభ స్థానాలకూ పోలింగ్ పూర్తైనట్టే. నిరుద్యోగం, ధరల పెరుగుదల, అభివృద్ధే ప్రధానాంశాలుగా ప్రధాన పార్టీలన్నీ పెద్దఎత్తున ప్రచారం సాగించడం తెలిసిందే.

3

### యూపీఎస్సీ నిర్ణయంతో
## ఖంగుతిన్న వైసీపీ బ్యాచ్

అమరావతి (చైతన్య రథం): [illegible]

### నాగలి రామకృష్ణారెడ్డి మృతి బాధాకరం
**టీడీపీ అధినేత చంద్రబాబు సంతాపం**

అమరావతి (చైతన్య రథం): [illegible]

## అలజడులు ఉపేక్షించం
**ఫలితాల తర్వాత ర్యాలీలు వద్దు: సీఈవో మీనా**



మంగళగిరి (చైతన్య రథం): [illegible]

### పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపు ఖాయం
**చంద్రబాబును కలిసిన ఎస్వీఎస్ఎన్ వర్మ**



పిఠాపురం (చైతన్యరథం): [illegible]

# వీళ్లే.. సీఎస్ బినామీలు!

అమరావతి (చైతన్య రథం): [illegible]

- అసైన్డ్ భూములను వెంచర్లకు అమ్మేస్తున్నారు
- అసైన్డ్ భూములిచ్చింది వ్యవసాయం కోసం..
- 596 జీవోకింద ఫ్రీహోల్డ్ అయ్యాకే సాగుచేయాలి
- కానీ, ఉత్తరాంధ్రలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతోంది
- సీఎస్‌పై ఆరోపణలకు కట్టుబడే ఉన్నా..
- అప్పన్నస్వామి మీద ప్రమాణానికైనా సిద్ధం
- బినామీల ఆస్తులతో బహిరంగ చర్చకు సిద్ధమా?
- భారీ కుంభకోణంపై లోతైన దర్యాప్తు జరగాలి
- మళ్లీ విరుచుకుపడిన జనసేన నేత మూర్తియాదవ్



[illegible]

**ఎర్రమట్టిదిబ్బల కబ్జా పాపం జవహర్‌దే..**

[illegible]

**బినామీ ఆస్తులు ఇవే..**

[illegible]

**ఈసీలు, సర్క్యులర్ కాపీల సైట్ తెరవాలి..**

[illegible]

**ముందు.. జీవోను రద్దు చేయాలి**

[illegible]


## ఏబీవీకి హైకోర్టులో ఊరట
**జగన్ సర్కారుకు ఎదురు దెబ్బ**



అమరావతి (చైతన్యరథం): [illegible]

**పోస్టింగ్ ఇవ్వకుంటూ**
**సీఎస్‌ను కలిసిన ఏబీవీ**

[illegible]



# ముగిసిన ప్రచార హోరు!

- 7వ విడత ఎన్నికల ప్రచారానికి తెర
- చివరి 57 లోక్‌సభ సీట్లకు రేపు పోలింగ్
- ప్రధాని మోదీ నియోజకవర్గం వారణాసిలో ముగిసిన ప్రచారం
- దేశవ్యాప్తంగా ఆగిన నేతల ప్రసంగాలు
- నిరుద్యోగం, ధరల పెరుగుదల, అభివృద్ధి ప్రధాన ప్రచారాంశాలు
- బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతల ప్రచార తీరుపై ఈసీ సీరియస్

అమరావతి (చైతన్యరథం): మైక్‌లు మూగబోయాయి. ప్రచార రథచక్రాలు ఆగిపోయాయి. హెలికాప్టర్లు, విమానాలు నేలపైకి దిగాయి. నేతల ప్రసంగాలు ఆగిపోయాయి. వెరసి దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచార హోరు గురువారం సాయంత్రంతో ముగిసింది. ఏడు విడతల పోలింగ్‌తో కూడిన 18వ సార్వత్రిక ఎన్నికల్లో 57 రోజులుగా సాగిన ఎన్నికల ప్రచారానికి గురువారంతో తెరపడింది. చివరి విడతలో ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతమైన చండీఘడ్ సహా మొత్తం 57 లోక్‌సభ స్థానాలకు గురువారంతో ప్రచార గడువు ముగిసింది. 7వ విడతలో పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ సీట్లు, ఉత్తరప్రదేశ్‌లో 13, పశ్చిమబెంగాల్‌లో 9, ఒడిషాలో 6, హిమాచల్‌ప్రదేశ్‌లో 4, జార్ఖండ్‌లో 3 సీట్లతో పాటు చండీఘడ్ లోక్‌సభ స్థానానికి శనివారం పోలింగ్ జరగనుంది. దీంతో 543 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ ముగుస్తుంది.

ప్రధాని నరేంద్ర మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మీసా భారతి పోటీ చేస్తున్న పాటలీపుత్ర, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సమీప బంధువు అభిషేక్ బెనర్జీ పోటీ చేస్తున్న డండం లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ గురువారం ప్రచారం ముగిసింది. మార్చి 16న కేంద్ర ఎన్నికల సంఘం 7 విడతల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. ఆమేరకు మొదటి విడత ఎన్నికలకు ఏప్రిల్ 4న ప్రారంభమైన ఎన్నికల ప్రచారం 7వ విడతలో భాగంగా గురువారం ముగిసింది.

శనివారంనాడు పోలింగ్ జరగనున్న 57 లోక్‌సభ సీట్లలో గత ఎన్నికల్లో 32 స్థానాలను భాజపా నాయకత్వంలోని ఏన్డీఏ కూటమి గెలుచుకోగా, కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ కూటమి 9 గెలుచుకుంది. 16 సీట్లను ఇతర పార్టీలు గెలుచు కున్నాయి. ఈ ఎన్నికల్లో 6 జాతీయ పార్టీలు, 57 రాష్ట్ర/ప్రాంతీయ పార్టీలు, 2500కు పైగా ఇతర చిన్న చిన్న పార్టీలు పాల్గొన్నాయి. అయితే.. 17వ లోక్‌సభలో 86 శాతం సీట్లు కేవలం 12 పార్టీలకే దక్కాయి. 1952 నుంచి 17సార్లు లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం 18వ లోక్‌సభకు జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపుతో ముగుస్తుంది. 97 కోట్ల మంది ఓటర్లతో దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియ. మన దేశంలోని ఓటర్లే ప్రపంచ జనాభాలో 10శాతానికి పైగా ఉండటం విశేషం. దీంతో పోలిస్తే త్వరలో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పాల్గొనే ఓటర్లు 17 కోట్లు మాత్రమే.

## ఎన్నికల పండుగ

మనదేశంలో ఐదేళ్లకోసారి జరిగే అత్యంత భారీ ప్రజాస్వామ్య ప్రక్రియను 'ఎన్నికల సంబరం'గా అభివర్ణిస్తారు. స్వాతంత్ర్యానతరం నిరక్షరాస్యత, పేదరికంతో కూడిన భారతదేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్టకడుతుందా? అని అంతర్జాతీయంగా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. వాటన్నింటినీ వమ్ముచేస్తూ ప్రతి ఎన్నికలకు మనదేశంలో ప్రజాస్వామ్యం మరింత బలపడుతూ ప్రజాస్వామ్య ప్రేమికులను సంతోషానికి గురిచేస్తూ వస్తోంది. నిరక్షరాస్యులు, పేదవారు ఎక్కువగా ఉండే గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం ఎక్కువగా ఉంటూ.. పట్టణ ప్రాంతాల్లో తక్కువగా ఉంటోంది. పోలింగ్ శాతాన్ని పెంచడానికి కేంద్ర ఎన్నికల సంఘం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనే ఇస్తున్నాయి. 2019 ఎన్నికల్లో అప్పటి వరకు అత్యధికంగా 67 శాతం పోలింగ్ జరిగింది. అయితే ఈ ఎన్నికల్లో మొదటి ఆరు విడతల్లో పోలింగ్ తక్కువ జరిగినట్లు సమాచారం. దేశంలో అత్యధికంగా కేవలం మన రాష్ట్రంలోనే 82 శాతం పోలింగ్ నమోదైంది.

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ కొనసాగినంత కాలం దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. వివిధ మాధ్యమాలు, విభిన్న రీతుల్లో ఎన్నికల ప్రచారం సాగుతూ సందడి వాతావరణం ఏర్పడుతుంది.

వివిధ పార్టీల జెండాల రెపరెపలు, ప్రచార వాహనాల హోరు, నాయకుల ప్రసంగాల జోరు, రోడ్ షోలు, బహిరంగ సమావేశాల సందడితో ఉల్లాసభరిత వాతావరణం ఏర్పడుతుంది. కొన్నిచోట్ల ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినా.. త్వరలోనే సద్దుమంటా యి. ఎన్నికలపట్ల దేశ ప్రజలు చూపే ఆసక్తి, తమ భవిష్యత్తుకు బాటలు వేసే అమూల్యమైన ఓటు హక్కు వినియోగించుకోవాలన్న పట్టుదల ఎన్నికల ప్రక్రియకు ప్రత్యేకతను సంతరింపచేస్తాయి. ఈ కారణం చేతనే మనదేశంలో జరిగే ఎన్నికలు పలువురు విదేశీయుల దృష్టిని ఆకర్షిస్తాయి.

దేశ ప్రజలు వ్యక్తిగత స్వేచ్ఛకు, భావప్రకటన స్వాతంత్ర్యానికి, రాజ్యాంగం ప్రసాదించిన ఇతర ప్రాథమిక హక్కులను అమితంగా గౌరవించడం వల్లనే వైవిధ్యాలతో కూడిన మనదేశంలో ప్రజాస్వామ్యం బలంగా పాతుకుపోయిందని పరిశీలకుల అభిప్రాయం.

## ఎన్నికల ప్రచారాంశాలు

దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ప్రాధాన్యతలు, అవసరాలనుబట్టి రాజకీయ పార్టీలు వివిధ అంశాలను ప్రచార అస్త్రాలుగా వాడుకుంటాయి. ఎన్నికల సర్వేలు, విశ్లేషణలో విశేష అనుభవం కలిగిన సీఎస్ డీఎస్-లోక్‌నీతి సంస్థ మూడు రకాలైన ఎన్నికల అంశాలు ఉంటాయని చెప్పింది. అవి.. సమాజంలో ఎక్కువగా మాట్లాడేవారు, మీడియా, ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేవారు, ఎజెండా సెట్టింగ్ రూపంలో నిర్ణయించే అంశాలు: ఏ అంశాల ఆధారంగా ప్రజలను తమవైపు తిప్పుకోగలమని వివిధ పార్టీలు నిర్ణయించే ప్రచారాంశాలు: ఈ రెండింటికి భిన్నంగా ప్రజల వాస్తవిక అనుభవాల్లోంచి పుట్టుకొచ్చే అంశాలు.

ఈ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయగల అంశాలను గుర్తించేందుకు ఈ సంస్థ ఒక సర్వే నిర్వహించింది. ఆ సర్వే ప్రకారం.. వివిధ పార్టీలు వివిధ అంశాలను గురించి మాట్లాడినా, ఈ ఎన్నికలకు సంబంధించి దేశ ప్రజల మనస్సుల్లో మూడు ప్రధాన సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపింది. అవి.. నిరుద్యోగం, ధరల పెరుగుదల, అభివృద్ధి. అభివృద్ధికి పెద్దపీట వేసేవారు బీజేపీ వైపు మొగ్గే అవకాశం ఉందని తెలుపుతూ.. మిగతా రెండు అంశాలకు ప్రాధాన్యతనిస్తున్న వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని ఆ సంస్థ తెలిపింది.

సీఎస్ డీఎస్-లోక్‌నీతి సంస్థ నిర్వహించిన సర్వేలో వివిధ అంశాలకు ప్రాధాన్యతనిచ్చిన ఓటర్ల వివరాలు: నిరుద్యోగం (27శాతం ఓటర్లు), ధరల పెరుగుదల (23 శాతం), అభివృద్ధి (13 శాతం), అవినీతి (8 శాతం), రామ్‌మందిర్ (8 శాతం), హిందుత్వ (2శాతం), దేశ అంతర్జాతీయ కీర్తి (2శాతం), రిజర్వేషన్లు (2శాతం), ఇతర అంశాలు (9శాతం), చెప్పలేమన్న వారు 6 శాతం.

## ఈసీ సీరియస్

ఈ ఎన్నికల్లో దీర్ఘకాలంపాటు సాగిన ప్రచారంలో వెల్లడైన కొన్ని అభ్యంతరకర ధోరణులపట్ల కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించి భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీల అగ్రనాయకులను తీవ్రంగా హెచ్చరించింది. ఇరు పార్టీలకు పది ప్రధాన సూచనలు చేసి వాటిని అమలుచేయాలని గట్టిగా చెప్పింది. వాటి వివరాలు:

1. భారతీయ సామాజిక, సాంస్కృతిక నేపథ్యం, వారసత్వాలు కాలాతీతమైనవి. వాటిని రాజకీయ ప్రయోజనాల కోసం నష్టపరచకూడదు.
2. దేశ ఎన్నికల ప్రక్రియ ఉన్నతిని, ఔచిత్యాన్ని దెబ్బతీయరాదు.
3. ఇరు పార్టీలకు చెందిన స్టార్ క్యాంపైనర్లు సంయమనంతో వ్యవహరించాలి, మాట్లాడాలి.
4. ఇరు పార్టీల స్టార్ క్యాంపైనర్లు చేసిన ప్రచార ప్రమాణాలు ఆందోళనకరంగా ఉన్నాయి.. నవరణ చర్యలు చేపట్టాలి.
5. అధికారంలో ఉన్న పార్టీకి ఉన్నత ప్రమాణాలతో కూడిన ప్రచార నిర్వహణపట్ల ఎక్కువ బాధ్యత ఉంటుంది. దీని అర్థం ప్రతిపక్షం బాధ్యతారహితంగా వ్యవహరించమనికాదు.
6. భాజపా నాయకుల ప్రసంగాల్లో వ్యక్తమైన మతపరమైన, సామాజికపరమైన అభిప్రాయాలు అభ్యంతరకరంగా ఉన్నాయి. సరిదిద్దుకోవాలి.
7. సమాజాన్ని సామాజిక ప్రాతిపదికన విడదీసే ప్రయత్నం ఎవరూ చేయరాదు.
8. భాజపా తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేయబడుతుందన్న అపోహలను కాంగ్రెస్ నాయకులు సృష్టించకూడదు.
9. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామన్న రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. దేశ రక్షణ దళాలను రాజకీయాలోకి లాగవద్దని ఈసీ స్పష్టం చేసింది.
10. దేశ రక్షణ దళాల సామాజిక, ఆర్థిక నేపథ్యాల ప్రాతిపదికన వారిని విభజించే ప్రయత్నం కాంగ్రెస్ నాయకులు చేయకూడదు.

# పార్టీ అండగా ఉంటుంది

## పిన్నెల్లి బాధితుడికి చంద్రబాబు భరోసా

అమరావతి (చైతన్య రథం): ఏపీ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున, తర్వాత మాచర్లలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు సృష్టించిన అరాచకం అంతా ఇంతా కాదు. పోలింగ్ కేంద్రాల్లోకి చొరబడి పిన్నెల్లి సోదరులు తెలుగుదేశంపార్టీ ఏజెంట్లపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడిన విషయం తెలిసిందే. అయితే టీడీపీ పోలింగ్ ఏజెంట్ నోము ల మాణిక్యాలరావు పిన్నెల్లి చేతిలో తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్‌లో టీడీపీ అధినేత నారాచంద్రబాబునాయుడిను ఆయన నివాసంలో గురువారం మాణిక్యాలరావు కలిశారు. పిన్నెల్లి సోదరుల అరాచకాన్ని బయటపెట్టాక తనకు ప్రాణహాని ఉందని చంద్రబాబుకు స్వయంగా చెప్పుకున్నారు. పిన్నెల్లి సోదరుల అరాచకాలపై మీడియాతో మాట్లాడటం, పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినప్పటి నుంచి మరింత కక్షగట్టారని చంద్రబాబుకు మాణిక్యాలరావు వివరించారు. ఎమ్మెల్యే, అతని సోదరుడు తనను, తన కుటుంబాన్ని అంత మొందించేందుకు ప్రైవేటు సైన్యాన్ని ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రాణభయంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో తలదాచుకున్నానని చెప్పుకున్నారు. పిన్నెల్లి చేతిలో తనకు ప్రాణహాని ఉందన్న విషయాన్ని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాకు



సైతం మొరపెట్టుకున్నానని మాణిక్యాలరావు వాపోయారు. పార్టీ కోసం మాణిక్యాలరావు చేసిన పోరాటాన్ని చంద్రబాబు అభినందిస్తూ.. ధైర్యంగా ఉండాలని, ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండగా ఉంటుందని చంద్ర బాబు భరోసానిచ్చారు.

# బెయిలొచ్చినా జైల్లోనే..

విజయవాడ: ముఖ్యమంత్రి జగన్‌పై గులకరాయి పడిన కేసులో గురువారం కొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. కేసులో నిందితుడు సతీష్‌కుమార్‌కు బెయిల్ మంజూరైనా నెల్లూరు జైలు నుంచి విడుదల కాలేకపోయాడు. సతీష్‌కు మంజూరైన బెయిల్‌పై స్టే ఇవ్వాలంటూ పోలీసులు పిటిషన్ వేయడంతో.. సతీష్ జైల్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. పోలీసుల పిటిషన్ మేరకు విజయవాడ 8వ మెట్రోపాలిటన్ కోర్టు అదనపు జడ్జి సతీష్ బెయిల్‌పై శుక్రవారం వరకూ స్టే ఇచ్చారు.

# రక్షించమని వేడుకుంటున్న ఆర్వోలు!

అనంతపురం: వైసీపీ నేతల వత్తిళ్లు భరించలేక రిటర్నింగ్ అధికార్లు బెంబేలెత్తిపోతున్నారు. ఓటమి భయంతో.. లెక్కింపు సమయానికి ఎలాగైనా గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న వైసీపీ.. రిటర్నింగ్ అధికార్లను టార్గెట్ చేస్తున్నట్టు కనిపిస్తోంది. వైసీపీ ఒత్తిడిని భరించలేక ఇప్పటికే తాడిపత్రి రిటర్నింగ్ అధికారి రాంభూపాల్‌రెడ్డి అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లిపోయారు. ఇదే బాటలో మరికొందరు రిటర్నింగ్ అధికారులూ సెలవుపై వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ నేతల ఆగడాల నుంచి తమను రక్షించమని, లేదంటే సెలవుపై వెళ్లడం ఒక్కటే మార్గమంటూ సమస్యాత్మక ప్రాంతాల్లోని రిటర్నింగ్ అధికార్లు జిల్లా కలెక్టర్లకు మొరపెట్టుకుంటున్నట్టు తెలుస్తోంది.

చైతన్యరథం

# వైసీపీకి ఈసీ షాక్!

- పోస్టల్ బ్యాలెట్లపై నిర్ణయం పునరుద్ఘాటన
- ఉద్యోగులిచ్చిన డిక్లరేషన్‌పై గజిటెడ్ అధికారి సంతకం చాలు
- సీలు లేకున్నా ఓటు చెల్లుబాటే

అమరావతి (చైతన్య రథం): అంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాల మరో నాలుగు రోజులు దూరం ఉండగా.. అధికార వైసీపీకి ఎన్నికల కమిషన్ ఊహించని ఝలక్ ఇచ్చింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై వైసీపీ కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్‌ను వైసీపీ నేతలు సంప్రదించారు. అయితే వైసీపీ లేవనెత్తిన విషయాలపై ఈసీ ఘాటుగా సమాధానమిస్తూ.. పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారంలో మరోసారి స్పష్టతనిచ్చింది. ఉద్యోగులిచ్చిన డిక్లరేషన్ (ఫాం 13ఏ)పై అటెస్టేషన్ అధికారి సంతకం ఉండి.. సీల్, హోదా లేకపోయినా ఓటు చెల్లుబాటు అవుతుందని స్పష్టం చేసింది. అలాంటి ఓట్లను చెల్లుబాటయ్యేవిగా గుర్తించాలని కూడా రిటర్నింగ్ అధికారులకు మళ్లీ ఆదేశాలు జారీ చేసింది. ఆర్వో ధ్రువీకరణ తర్వాతే అటెస్టేషన్ అధికారి




ఫాం 13ఏపై సంతకం చేశారని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈమేరకు ఏపీ సీఈవో ముకేశ్ కుమార్ మీనాకు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు లేఖ సైతం రాశారు. ఇదిలావుంటే, వర్తమాన సార్వత్రిక ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ల పోలింగ్ అనూహ్యంగా పెరిగింది. భారీగా పోలైన ఓట్లన్నీ కూటమికి అనుకూలమేనని ఇప్పటికే అంచనాలు వినిపిస్తున్నాయి. దీంతో, పోస్టల్ బ్యాలెట్ల వ్యాలిడిటీపై వివాదాన్ని రేపి, ఇన్‌వాలిడ్ ఓట్ల సంఖ్య పెంచాలని వైసీపీ పెద్ద పన్నాగమే పన్నింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రూల్స్‌నే మార్చేస్తున్నారంటూ వైసీపీ ఫిర్యాదులు సైతం చేసింది. అయితే, కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్లపై నిర్ణయం పునరుద్ఘాటించడం.. వైసీపీకి పెద్ద ఎదురుదెబ్బ.

## సీఈవో మెమోపై హైకోర్టుకి..

ఎన్నికల కౌంటింగ్ సమయంలో రిటర్నింగ్ అధికారి ఇటువంటి పోస్టల్ బ్యాలెట్లను వ్యాలిడ్ చేయాలని క్లియర్ కట్‌గా ఈసీ ఆదేశాలు జారీచేసింది. ఈ అంశంలో సీఈఓ ఇచ్చిన మెమోపై హైకోర్టులో గురువారం వైసీపీ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై ఈసీ మార్గదర్శకాలకు వ్యతిరేకంగా కొత్త రూల్స్ ఇచ్చిందని.. తద్వారా ఘర్షణలు జరిగే అవకాశం ఉందని పిటిషన్‌లో వైసీపీ పేర్కొంది.

ఈ పిటిషన్‌ను అత్యవసరంగా ఇవాళే అత్యవసరంగా విచారించేందుకు న్యాయస్థానం సిద్ధమైంది. ఈలోపే సీఈఓ ఇచ్చిన మెమో సరైనదేనని కేంద్ర ఎన్నికల సంఘం లేఖలో స్పష్టం చేయడంతో వైసీపీ కంగుతిన్నది. మరి హైకోర్టులో తీర్పు ఎలా వస్తుందో అనేదానిపై వైసీపీలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## వైసీపీ కవ్వింపు చర్యలకు స్పందించొద్దు

**టీడీపీ శ్రేణులకు యరపతినేని సూచన**



గురజాల (చైతన్యరథం): ఎన్నికల కౌంటింగ్ రోజున వైసీపీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉందని, వైసీపీ కవ్వింపు చర్యలకు టీడీపీ ఏజెంట్లు స్పందిచకుండా కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాలపై దృష్టి సారించాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కౌంటింగ్ రోజున ఈసీ ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఓటమి భయంతో జగన్మోహన్‌రెడ్డి అతని బ్యాచ్ వైసీపీ శ్రేణుల్ని దాడులకు ఉసిగొల్పేలా ప్రకటనలు చేస్తున్నాయని, కౌంటింగ్ ప్రక్రియకు ముందు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్రమైన నేరంగా పరిగణించాలని ఈసీని కోరారు. సజ్జల వ్యాఖ్యలను చూస్తుంటే.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వోద్యోగులను బెదిరించినట్లేనని అన్నారు. సజ్జల ప్రకటన రెచ్చగొట్టే విధంగా ఉందని అన్నారు. వైసీపీ వాళ్లు రెచ్చగొట్టినా టీడీపీ శ్రేణులు మాత్రం శాంతియుతంగా సమన్వయం పాటించి ఎటువంటి అల్లర్లకు దిగొద్దని, వైసీపీ అరాచకాలపై మన ప్రభుత్వం వచ్చాక చట్టపరంగా చర్యలు తీసుకుంటామని యరపతినేని తెలిపారు.

# కౌంటింగ్ హింసకు వైసీపీ కుట్ర

- తేటతెల్లం చేస్తున్న సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు
- నిబంధనలు అతిక్రమించమనడం దేనికి సంకేతం?
- సజ్జలపై ఈసీ తక్షణం చర్యలు తీసుకోవాలి
- సీఎం, సీఎస్‌ల అండతోనే ఈ అరాచకాలు
- పదవికి మచ్చతెచ్చిన సీఎస్‌ను తప్పించాలి
- తెలుగుదేశం మాజీ మంత్రి దేవినేని ఉమ డిమాండ్
- ఓటమి భయంతో సీఎం జగన్ వెన్నులో వణుకు
- లండన్‌లో టీవీలు బద్దలుకొడుతున్నాడని ఎద్దేవా

అమరావతి (చైతన్య రథం): హింసను ప్రేరేపించే విధంగా నియమావళిని ఉల్లంఘించి ప్రకటనలు చేస్తున్న సకలశాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డిని తక్షణం అరెస్ట్‌చేయాలని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నిబంధనలు పాటించే వాళ్లు కౌటింగ్ ఏజెంట్లుగా తమకు అవసరం లేదని సజ్జల చేసిన కౌంటింగ్ వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు.

## జగన్, సీఎస్ డైరెక్షన్‌లోనే..

జగన్మోహన్‌రెడ్డి,సీఎస్ జవహర్‌రెడ్డి మార్గదర్శకత్వంలోనే సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. జవహర్‌రెడ్డి సహకారంతో వీరి ఆటలు సాగుతున్నాయని విమర్శిస్తూ.. సీఎస్ పదవికి మచ్చ తెచ్చిన జవహర్‌రెడ్డిని తక్షణమే పదవినుంచి తప్పించాలని తెలుగుదేశంపార్టీ తరఫున డిమాండ్ చేశారు. సలహాదారుగా ప్రజల సొమ్ముతింటున్న సజ్జల, ఐదేళ్లుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఇప్పుడు ఓటమి భయంతో కౌంటింగ్ రోజున విధ్వంసం సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. రూల్స్ ఫాలో అయ్యే వాళ్లు తమకు అవసరం లేదని, టీడీపీ - జనసేన ఏజెంట్లకు అడుగడుగునా అడ్డుపడాలని సజ్జల హితబోధ చేయడం సిగ్గుచేటన్నారు. ఈవీఎం ధ్వంసం చేసిన పిన్నెల్లిపై చర్యలు తీసుకోమని అడగాల్సిందిపోయి.. ఆ వీడియో బయటికెలా వచ్చిందని సజ్జల ప్రశ్నించడం అతని బుద్ధిలేనితనానికి పరాకాష్ట అన్నారు. రాష్ట్రానికి చేసిన నష్టం చాలదా? తప్పులు చేసినా కాపాడతామని భరోసా ఇస్తారా? అంటూ నిలదీశారు.

## చట్టం, ఎన్నికల సంఘంపై గౌరవమేదీ..

సజ్జల మాటలనుబట్టి చూస్తే వైసీపీకి చట్టం, ఎన్నికల సంఘంపట్లవున్న గౌరవమేపాటిదో అర్థం చేసుకోవచ్చని దేవినేని వ్యాఖ్యానించారు. ఇలా చట్టాలను అతిక్రమించే వారిని ఉపేక్షించకూడదన్నారు. ఓటమి



భయంతో కుట్రలు, కుతంత్రాలకు తెరలేపారని, వైసీపీ చీఫ్ ఏజెంట్లకు సజ్జల చేసిన హితభోధలను బ్లూ మీడియా పదేపదే ప్రసారం చేసిందంటూ, ఆయా యాజమాన్యలపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని దేవినేని డిమాండ్ చేశారు. ఏజెంట్లను రెచ్చగొట్టేలా మాట్లాడటం ద్వారా 1951, ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సజ్జల ఉల్లంఘించాడని, అతనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని దేవినేని డిమాండ్ చేశారు.

## ఆర్వోలకు తాడేపల్లి బెదిరింపులు

తాడేపల్లి వేదికగా వైసీపీ నేతలు పలువురు రిటర్నింగ్ అధికారులను బెదిరిస్తున్నారు. యర్రగొండపాలెం రిటర్నింగ్ అధికారిణి శ్రీలేఖను చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేయి చూపిస్తూ బెదిరించాడు. మాకు రూల్స్ చెప్పకూడదు, అడ్డుపడకూడదని హెచ్చరించాడు. ఆర్వోను విధుల నుంచి తప్పించడాన్ని ఖండిస్తున్నాం. నిష్పక్షపాతంగా పనిచేస్తున్న అధికారులను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. అత్యంత పారదర్శకంగా జరగాల్సిన కౌంటింగ్ ప్రక్రియ రసాభాసగా జరగబోతోందని మాజీ మంత్రి పేర్ని నాని సచివాలయం వేదికగా మాట్లాడటం సిగ్గుచేటు. మరో వైపు ఓడిపోతామని అంచనాకు వచ్చిన జగన్మోహన్‌రెడ్డి లండన్‌లో టీవీలు బద్దలు కొడుతున్నాడు. పోలింగ్ రోజున అల్లర్లు చేయమని క్యాడర్‌ను రెచ్చగొడుతున్నాడు. నిబంధనలు పాటించని వైసీపీ నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, కౌంటింగ్ కేంద్రాల దగ్గర పగడ్బందీ చర్యలు చేపట్టాలని తెలుగుదేశంపార్టీ తరఫున దేవినేని ఉమ ఎన్నికల సంఘానికి విజ్ఞప్తిచేశారు. భవిష్యత్‌లో ఎవరూ ఇలా హింసాత్మక ధోరణిలో సందేశాలు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నరసరావుపేట జైలు కిక్కిరిసిపోతోంది..

- 1200మందిని అరెస్టు చేశాం..
- ఫ్యాక్షన్ ప్రాంతాలుగా పేరుబడటం అవసరమా?
- ఎగ్జిట్‌పోల్స్ ఇళ్లనుంచే వినండి..
- కౌంటింగ్ పూర్తయ్యే వరకూ బయటకు రావొద్దు
- పోలీస్ మీట్‌లో ఎస్పీ మల్లికా గార్గ్

అమరావతి(చైతన్య రథం): పల్నాడు జిల్లాలో పోలింగ్ రోజు, తర్వాత జరిగిన హింసకు సంబంధించి ఇప్పటికి 1200 మందిని అరెస్టు చేశామని ఎస్పీ మల్లికా గార్గ్ వెల్లడించారు. వినుకొండలో పోలీసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 'పల్నాడు జిల్లా పేరు చెడు సంఘటనలతో దేశవ్యాప్తంగా ప్రచారంలోకి రావడం బాధేస్తోంది. జిల్లాలో ఇంత ఫ్యాక్షనిజముందా? అని నా ఫ్రెండ్స్ అడుగుతున్నారు. ముఖ్యంగా నరసరావుపేట, మాచర్ల హింసాత్మక ప్రాంతాలుగా పేరుబడటం దారుణం. కర్రలు, రాడ్లు చేతుల్లో పట్టుకుని తిరగడం, దాడులు.. ఇవన్నీ అవసరమా? పది రోజుల్లో జిల్లాలో 160 కేసులు నమోదయ్యాయి. దాదాపు 1200 మందిని అరెస్టు చేశాం. నరసరావుపేట జైలులో ఖాళీలేక రాజమహేంద్రవరం జైలుకు పంపుతున్నాం. ఎగ్జిట్ పోల్స్ వివరాలు వస్తే ఇళ్లలోనే కూర్చుని వినండి. కౌంటింగ్ పూర్తయ్యే వరకు రోడ్లపై ఎవరూ తిరగవద్దు. జిల్లాలో 144 సెక్షన్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తాం. శాంతి భద్రతలపై రాజీపడే ప్రసక్తే లేదు. ఇప్పుడు నేనూ పల్నాడు జిల్లా వాసినే. ఈ ప్రాంతానికి మంచిపేరు తేవాలన్నదే నా లక్ష్యం' అని ఎస్పీ మల్లికా గార్గ్ స్పష్టం చేశారు.



## ఏలూరులో ప్రేమోన్మాది ఘాతుకం

**- ప్రేమించలేదని యువతిని నరికి చంపిన యువకుడు**

**- అదే కత్తితో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ప్రేమికుడు... పరిస్థితి విషమం**

ఏలూరు(చైతన్యరథం): ఏలూరు ఎమ్మార్పీ కాలనీలో దారుణం జరిగింది. ప్రేమిస్తున్నానంటూ ఓ యువతి వెంట యువకుడు పడ్డాడు. అతడి ప్రేమను ఆమె నిరాకరించింది. దీంతో తనతో తెచ్చుకున్న పదునైన కత్తితో దారుణంగా నరికి చంపాడు. ఎమ్మార్పీ కాలనీకి చెందిన జక్కుల రత్న గ్రేస్ అనేయువతిని తొట్టిబోయిన ఏసురత్నం అనే యువకుడు కొంత కాలంగా ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతున్నాడు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం యువతి తన ఇంటి సమీపంలో ఉండగా ఆమె వద్దకు వచ్చాడు. ప్రేమించాలంటూ మరోసారి ఆమెను వేధించాడు. అతని ప్రేమను యువతి నిరాకరించడంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో యువతి మెడపై పలుమార్లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటనలో యువతి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. అనంతరం ఏసురత్నం కూడా అదే కత్తితో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు... యువకుడిని వెంటనే ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కౌంటింగ్ రగడకు కుట్ర

- ఏజెంట్లను రెచ్చగొట్టేలా సజ్జల వ్యాఖ్యలు
- తక్షణం చర్య తీసుకోవాలని టీడీపీ డిమాండ్
- క్రిమినల్ కేసు పెట్టాలంటూ తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు
- తగుచర్యలు కోరుతూ ఈసీకి టీడీపీ బృందం ఫిర్యాదు
- కౌంటింగ్ ఏరియాలో సీసీ టీవీలు ఏర్పాటుకు డిమాండ్



అమరావతి(చైతన్య రథం): ఓట్ల లెక్కింపు (జూన్4న)లో నియమాలు పట్టించుకోకుండా ప్రతి పక్ష పార్టీల ఏజెంట్లతో సమర్థవంతంగా వాదించి అడ్డుకోగలిగిన వైసీపీ శ్రేణులే కౌంటింగ్ ఏజెంట్లుగా ఉండాలని ప్రకటించిన వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతోపాటు, చట్టబద్ధమైన చర్యలు చేపట్టాలని తెలుగుదేశం డిమాండ్ చేసింది. సజ్జల దురుద్దేశపూర్వక, బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను గురువారం టీడీపీ నాయకులు తాడేపల్లి పోలీసులు, కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం వైసీపీ కౌంటింగ్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమంలో సజ్జల చేసిన వ్యాఖ్యలు కౌంటింగ్ ప్రక్రియకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని, ఏజెంట్లను రెచ్చగొడుతూ చేసిన ఈ వ్యాఖ్యలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘున కిందకు వస్తాయని, దీన్ని అతిపెద్ద నేరంగా భావించి ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్లు 125, 123(2), 123(3)ల కింద మరియు ఐపీసీ సెక్షన్లు 153ఏ, 505 (2), 171 ఎఫ్, 171 జే క్రింద క్రిమినల్ కేసు నమోదుచేసి తగు విధంగా శిక్షించాలని తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ జనరల్‌సెక్రటరీ గూడపాటి లక్ష్మీనారాయణ తాడేపల్లి సీఐకి ఇచ్చిన ఫిర్యాదులో డిమాండ్ చేశారు. లక్ష్మీనారాయణతోపాటు దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ, టీడీపీ నేత మన్నవ సుబ్బారావు సీఐని కలిశారు.

ఇదే అంశాన్ని టీడీపీ బృందం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి కూడా లిఖితపూర్వకంగా తీసుకెళ్లింది. పోలింగ్ రోజు, అనంతరం జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో కౌంటింగ్ ఏజెంట్ల నియామకంపట్ల సజ్జల వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి తగుచర్యలు చేపట్టాలని ఈసీని కోరింది. సజ్జల సూచనల మేరకు వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లు ప్రవర్తిస్తే ఓట్ల లెక్కింపు ఆలస్యం కావడంతో పాటు తీవ్రమైన శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని టీడీపీ తెలిపింది.

సజ్జల సూచనల మేరకు ఓట్ల లెక్కింపును అడ్డుకోవడానికి వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లు ఎంతకైనా బరితెగిస్తారని... ముఖ్యంగా ప్రధాన అభ్యర్థుల మధ్య ఓట్ల తేడా అతిస్వల్పంగా ఉన్నప్పుడు ఇలాంటి తీవ్ర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని టీడీపీ వివరించింది. సజ్జల దురద్దేశ పూర్వక వ్యాఖ్యల నేపథ్యంలో కౌంటింగ్ ప్రక్రియ మొత్తాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించి పరిశీలించడానికి కౌంటింగ్ హాళ్లలో సీసీ టీవీలను ఏర్పాటు చేయాలని టీడీపీ కోరింది.

ఈసీకి రాసిన లేఖపై మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ, టీడీపీ నేత మన్నవ సుబ్బారావు, న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ సంతకాలు చేశారు. లేఖ ప్రతిని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలో అందజేశారు.

## కన్యాకుమారిలో ప్రధాని మోదీ ధ్యానం

అమరావతి (చైతన్య రథం): సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార పర్వం ముగిసిన నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వివేకానంద రాక్ మెమోరియల్‌లో ధ్యానం చేయు డానికి తమిళ నాడు రాష్ట్రంలోని కన్యాకుమారి చేరుకున్నారు. మూడు రోజుల పాటు మోదీ కన్యాకుమారిలో ఉంటారు. శనివారం మధ్యాహ్నం తిరిగి ఢిల్లీ వెళ్తారు. 1892లో స్వామి వివేకానంద ధ్యానం చేసిన రాక్ మెమోరియల్‌లోని ధ్యాన మండపంలోనే మోదీ ధ్యాన ముద్ర చేపట్టనున్నారు. 2019 ఎన్నికల ముగింపు సమయంలోనూ ప్రధాని మోదీ కేదార్‌నాథ్‌లోని గుహలో ధ్యానం చేశారు. కన్యాకుమారిలోని భగవతి అమ్మవారిని, తిరువళ్లువర్ విగ్రహాన్ని మోదీ సందర్శించనున్నట్లు సమాచారం. కన్యా కుమారిలో ప్రధాని మోదీ 45గంటల పర్యటన సందర్భంగా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు.



2019లో కేదార్‌నాథ్ గుహలో మోదీ ధ్యానం. (ఫైల్)

## అనంత భావజాలికుడు చంద్రబాబు

### పుస్తకావిష్కరణ సభలో వక్తల ప్రశంసలు

తిరుపతి (చైతన్యరథం): చంద్రబాబు అనంత ఆలోచనలు రాష్ట్రాభివృద్ధికి బాటలేస్తున్నాయనని రేరా మాజీ అధ్యక్షుడు డాక్టర్ వెలమాటి రామనాథ్ అన్నారు. గురువారం తిరుపతి సింధూరి పార్క్ హోటల్లో జరిగిన 'చంద్రబాబు అనంత భావ జాలికుడు' పుస్తకావిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చంద్రబాబు రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టి చేయాలన్న ఉద్దేశ్యంతో విజన్ 2047కు రూపకల్పన చేశారన్నారు. ఆయన పాలనలో రాష్ట్ర పురోగమనం సాధ్యమైందన్నారు. దీనివల్ల తలసరి ఆదాయం పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి పుస్తకంలోని ప్రధానాంశాలను సమీక్షించారు. చంద్రబాబు నిరంతరం అద్భుత ఆలోచనలు చేయడాన్ని రచయిత చక్కగా వివరించారన్నారు. చంద్రబాబు శమంతకమణిలాగా నిత్యం సంపద సృష్టిస్తారన్నారు. ఆయనకు సమగ్రాభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లన్నారు. చంద్రబాబు అద్భుత భావజాలం సమాజానికి అందించాలన్న ఉద్దేశ్యంతో పుస్తకం రచించానని శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ చెప్పారు. చంద్రబాబు కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, దార్శనికుడు, కార్యనిర్వాహకుడు, సామాజిక చైతన్యవేత్త అన్నారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జి భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ వర్తమాన ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అవినీతి అక్రమాలకు నిలయమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేట్ భాగస్వామ్యంతో సమగ్రాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారని చెప్పారు. టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు చేసే ప్రతి పనిలోనూ విస్తృత ప్రజాప్రయోజనాలు దాగి ఉంటాయని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు విద్యార్థి దశ నుంచి విస్తృత ఆలోచనలు కలిగి సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నారని వివరించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త వెంకయ్య అతిథులను సన్మానించారు.




**రామనాథ్‌కు సన్మానం!**

ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన రామనాథ్‌ను తిరుపతి ప్రముఖులు సన్మానించారు. జూనియర్ ఛాంబర్(ఇంటర్నేషనల్) జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్‌బి హర్షవర్ధన్‌రెడ్డి జ్ఞాపికను బహూకరించారు. అంతర్జాతీయ వాణిజ్యం, ప్రపంచీకరణలో ఆయన సేవలకు గుర్తింపుగా అమెరికాలోని ఈస్ట్‌కోస్ట్ యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ బహూకరించడం తెలిసిందే.

## ధర్మారెడ్డి జైలుకే..: ఆనం

నెల్లూరు: ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా తితిదే ఈవో ధర్మారెడ్డి జైలుకెళ్లడం ఖాయమని టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ.. తప్పులు చేసినోళ్లు రాష్ట్రం వదిలి పారిపోయేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారని ఆరోపిస్తూ.. ప్రపంచంలో ఎక్కడున్నా ధర్మారెడ్డి జైలుకెళ్లడం ఖాయమన్నారు. తితదే బోర్డు సమావేశాలను ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి వెబ్‌సైట్‌లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో తితిదే పూర్తిగా అవినీతిమయమైందని అంటూ, తిరుమలలో పేదోళ్లకు ఆకలేస్తే అన్నం తినే పరిస్థితి లేదని దుయ్యబట్టారు. తితిదే పత్రాలు, కంప్యూటర్ల ధ్వంసానికి కుట్ర జరుగుతోందని, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని ఆనం స్పష్టం చేశారు.

# ఎన్నికల ప్రచారం-మారిన తీరు

అమరావతి (చైతన్య రథం): దేశంలో 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల నుండి జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పలు మార్పులు వచ్చాయి. మొదటి 2, 3 దశాబ్దాల్లో ఎక్కువగా గోడలపై రాతల ద్వారా అభ్యర్థుల పేర్లు, ఎన్నికల గుర్తులను ప్రచారం చేసేవారు. కరప్రతాల పంపిణీ కూడా జరిగేది. వివిధ పార్టీల నాయకులు పార్టీ జెండా పెట్టుకుని అప్పట్లో ప్రాచుర్యంలో ఉన్న అంబాసిడర్ కారులో ఊరిలోకి వస్తే అదొక వేడుకగా ఉండేది. ఆ కార్లను వెంబడిస్తూ పిల్లలు పరిగెత్తేవారు. నేతలను కలవడానికి ప్రజలు గుమికూడేవారు.

1982లో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుంచి ఎన్నికల ప్రచారం కొత్త పుంతలు తొక్కింది. ఒక పాత చెవర్లెట్ కారును చైతన్య రథంగా మార్చి ప్రచారంలో ఆయన నూతన ఒరవడి సృష్టించారు. ఆవిధంగా 1983 ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 70 వేల కిలోమీటర్లకు పైగా ప్రయాణం చేసి, బహిరంగ ప్రదేశాల్లో స్నానాలు, భోజనాలు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఆకట్టుకునే ప్రసంగాలతో ప్రజలను ఉర్రూతలూగించి పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రికార్డు నెలకొల్పారు. తర్వాతి కాలంలో ఓపెన్ టాప్ జీపులు, ప్రచార రథాలు విరివిగా వాడుకలోకి వచ్చాయి.

ఎన్టీఆర్ హయాం నుంచీ దాదాపు 2 దశాబ్దాలకు పైగా ఆకట్టుకునే ప్రసంగాలు చేయగల నాయకులు ఎన్నికల ప్రచారంలో ప్రధాన పాత్ర వహించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, బాల్‌థాక్రే, లాలూప్రసాద్ యాదవ్ ఈ కోవకు చెందిన నాయకులు. అటువంటి నాయకుల సభలకు జనం భారీ సంఖ్యలో హాజరయ్యేవారు.

తదుపరి పరిణామంలో భాగంగా టీవీలు, దినపత్రికల్లో 'పెయిడ్ పబ్లిసిటీ'కి ప్రాధాన్యం పెరిగింది. ఆయా సంస్థలకు డబ్బులు చెల్లించి వార్తల రూపంలో అభ్యర్థులు, పార్టీలు ఎన్నికల ప్రచారం చేయడం ప్రారంభించాయి. ఈ పోకడలను గమనించిన కేంద్ర ఎన్నికల సంఘం అలాంటి ప్రచారాన్ని అడ్డుకోవడానికి పలు చర్యలు చేపట్టింది. దీంతో పరిస్థితి కొంత అదుపులోకి వచ్చినా ఇది కొనసాగుతోంది.

21వ శతాబ్దం ఆరంభంలో అంతర్జాలం, సోషల్ మీడియా ప్రాచుర్యంలోకి రావడంతో ఎన్నికల ప్రచారంలో ఒక నూతన శకం ఆరంభమైంది. అధునిక సమాచార సాంకేతిక విజ్ఞానం వినియోగం పట్ల అభిరుచి, ఆసక్తి ఉన్నవారు ఈ కొత్త మాధ్యమాన్ని ఎక్కువగా వినియోగించడం ప్రారంభించారు. ఈ విషయంలో ముందుండే నరేంద్ర మోదీ 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ మాధ్యమాన్ని విరివిగా వినియోగించుకుని ప్రత్యర్థులపై పైచేయి సాధించారు. తన హోలోగ్రాం ద్వారా ఎన్నికల ప్రచారం చేసి మోదీ ఈ విషయంలో నూతన ప్రమాణాలను సృష్టించారు. గత పదేళ్లుగా సోషల్ మీడియా దురుపయోగమయ్యే అవకాశం ఉన్నా అన్ని పార్టీలు, అభ్యర్థులు దీన్ని విరివిగా వాడుతున్నారు.

### రాష్ట్రంలో సోషల్ మీడియా దురుపయోగం

2019 ఎన్నికల్లో అసత్యాలతో కూడిన దుష్ప్రచారం ద్వారా రాజకీయ లబ్ధి పొందిన జగన్‌రెడ్డి పార్టీ వైసీపీ గత ఐదేళ్లుగా, ముఖ్యంగా ఈ ఎన్నికల ప్రచారంలో భారీఎత్తున సోషల్ మీడియాను దురుపయోగం చేసింది. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ, నాయకులపై తప్పుడు ప్రచారం చేయడానికి సోషల్ మీడియాను విపరీతంగా వాడుకుంది. వందలాది సాంకేతిక నిపుణులను నియమించుకుని రాజకీయ దుష్ప్రచారానికి దిగజారింది. ఇందులో భాగంగా తేదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్లతో తప్పుడు సందేశాలతో లేఖలు సృష్టించి ప్రచారంలో పెట్టింది. కూటమి పార్టీలు, నేతల మధ్య విభేదాలు సృష్టించడానికి వైసీపీ సోషల్ మీడియా విభాగం అన్ని రకాల ప్రయత్నాలు చేసింది. చివరకు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పేరిట తప్పుడు వీడియోలు విడుదల చేసింది. వైసీపీ వారిపై పచ్చకండువాలు వేసి తెదేపా ప్రయోజనాలు దెబ్బతినేటట్లు వారిచేత మాట్లాడిరచి వీడియోలు ప్రచారంలో పెట్టారు. జగన్‌రెడ్డి వ్యతిరేకత ప్రజల్లో పెరిగిన కొద్ది వైసీపీ దిగజారి సోషల్ మీడియాలో చేయరాని పనులన్నీ చేసింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఎవరైనా ఒక చిన్న కామెంట్ ఫార్వాడ్ చేసినా, పోస్ట్ చేసినా వారిపై వెంటనే పోలీసు కేసులు పెట్టించిన అధికార పార్టీ ప్రతిపక్షాలపై భారీస్థాయిలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. హైకోర్టు న్యాయమూర్తులపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినా ఇంతవరకు ఎటువంటి చర్యలూ లేవు. అమూల్యమైన సోషల్ మీడియాను ఏవిధంగా దురుపయోగం చేయవచ్చో అనే విషయంలో ఈ ఎన్నికల్లో వైసీపీ వ్యవహరించిన తీరు ఒక కేస్ స్టడీవంటిదని పరిశీలకుల అభిప్రాయం. మే 13న రాష్ట్రంలో పోలింగ్ ముగిసిన మరుక్షణంలోనే వందలాది మందితో కూడిన తన సోషల్ మీడియా విభాగాన్ని వైసీపీ మూసివేయడం గమనార్హం.



చైతన్యరథం

# కాణిపాకంలో అప్రైజర్ చేతివాటం



చిత్తూరు (చైతన్యరథం): ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధర్మిక క్షేత్రం శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో హుండీ కౌంటింగ్ సందర్భంగా ఒక బ్యాంకు ఉద్యోగి దాదాపు 100 గ్రాముల (రూ.10లక్షల) గోల్డ్ బిస్కెట్‌ని దొంగలించడం మిక్కిలి విచారకరమని, ఆలయంలో భద్రతా లోపాన్ని ఈ చర్య ఎత్తిచూపుతోందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి సమర్పించిన కానుకల్ని ఈ విధంగా దొంగతనం చేయడం కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. దేవాలయంలో హుండీ చోరీ ఘటనలు మళ్ళీ మళ్ళీ జరుగుతున్న, అధికారుల తీరులో మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. ఆలయ అధికారుల నిర్లక్ష్యం, భద్రతా చర్యల లోపం వలన ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. హుండీ లెక్కింపు సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించవలసిన వస్త్రధారణ వంటి నిబంధనలు పక్కాగా అమలు చేయడంలో ఆలయ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. గతంలో కూడా హుండీ కౌంటింగ్‌లో డబ్బులు, వెండి, బంగారు, ఆభరణాలను చోరీ చేస్తున్న అలయ అధికారుల తీరులో మార్పు రాలేదు. ఆలయంలో హుండీ చోరీలే... కాకుండా దేవాలయం పేరుతో వచ్చే డొనేషన్లలో కూడా పెద్ద ఎత్తున చేతివాటం చూపిస్తున్నారని అన్నారు. కొందరు అనాధికార వ్యక్తులు డొనేషన్ పుస్తకాలు ముద్రించి... దేవాలయం పేరు చెప్పి, అన్నదానం పేరు చెప్పి డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. దేవాలయాన్ని ఒక ఆదాయ వనరుగా మార్చేస్తున్నారని, గోల్డ్ బిస్కెట్ చోరీ ఘటన పలు అనుమానాలు ఉన్నాయని ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. సమావేశంలో టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, టీడీపీ పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, చిత్తూరు ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి గోవిందు, సురేష్ పాల్గొన్నారు.

# పొన్నూరు ఆర్వో వింతపోకడలపై టీడీపీ మండిపాటు

***వివాదాస్పద నిర్ణయాలతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆర్వో లక్ష్మీకుమారి: మన్నవ సుబ్బారావు మండిపాటు***



గుంటూరు (చైతన్యరథం): ఎన్నికల ప్రక్రియను పొన్నూరు ఆర్వో అపహాస్యం చేస్తున్నారని, వెంటనే అతనిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్వోని కలిసి టీడీపీ నేత, మాజీ మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ఫిర్యాదు చేశారు. అనంతరం మన్నవ సుబ్బారావు మీడియాతో మాట్లాడుతూ... పొన్నూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీకుమారి ఎన్నికల ప్రారంభమైన నాటి నుంచి తీసుకునే నిర్ణయాలు అన్ని వివాదాస్పదంగా మారుతున్నాయని, ఆమె పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలపై అవగాహన లేమి, తెలియకపోవటం వలన అనేకమైన వివాదాలు వస్తున్నాయని అన్నారు. ఆర్వో టేబుల్ వద్ద ఎన్నికల ఏజెంట్‌ను నియమించుకొనే అధికారం అభ్యర్థికి ఉన్నప్పటికీ ఆర్వో వింత వాదనతో అంగీకరించటం లేదని, ఒకవేళ ఎన్నికల ఏజెంట్‌ను నియమించుకున్న పక్షంలో ఛీఫ్ఏజెంట్ గాని, అభ్యర్థి గాని లోపలికి వెళ్ళటానికి వీలు లేదని ఆర్వో వింత వాదన చేస్తున్నారని సుబ్బారావు మండిపడ్డారు. ఆర్వో ఒంటెత్తు పోకడలతో రాజకీయ పార్టీలకు చికాకులు వస్తున్నాయని, పోలింగ్ సమయంలో కూడా కొంతమంది ఉద్యోగులు ఫ్యాన్ గుర్తుకు వేయమని చెప్పి ప్రచారం చేస్తున్నప్పటికీ ఆర్వో ప్రేక్షకపాత్ర వహించడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ఉద్యోగులు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న, ఆమె ఇప్పటికీ పాలకపక్షానికి తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పొన్నూరు టీడీపీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సూచన మేరకు ఈ విషయాలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయగా... తమ ఫిర్యాదును డీఆర్వోకి ఇవ్వమని జిల్లా కలెక్టర్ సూచనల మేరకు వినతిప్రతం అందించడం జరిగిందన్నారు. పొన్నూరు ఛీఫ్ ఎలక్షన్ ఏజెంట్ మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఆర్వో వ్యవహారశైలితో ఎన్నికల ప్రక్రియ తికమకగా మారిందని, పోలింగ్ రోజున పి.వో. డైరీలు అదృశ్యమైయాని, 17సి ఫారాలు గల్లంతు ఘటనతో 2 రోజులు ఆలస్యంగా పోలింగ్ శాతం నిర్ధారించారని అన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఫోన్‌లు చేస్తున్నప్పటికీ ఆర్వో కనీసం స్పందించడం లేదని, ఆమె ఎన్నికల నిబంధనల మేరకు నడుచుకోవాలని కోరారు. టీడీపీ నేతల ఫిర్యాదుపై డీఆర్వో స్పందిస్తూ దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్ రామకృష్ణ, టీడీపీ నాయకులు మాకిరెడ్డి జయరామిరెడ్డి, దొప్పలపూడి శ్రీనివాసరావు, పాశం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ విషయంలో

## వైసీపీవి అర్థంలేని ఆరోపణలు

**-టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు విమర్శ**

అమరావతి (చైతన్య రథం): పోస్టల్ బ్యాలెట్ విషయంలో వైసీపీ అర్థంలేని ఆరోపణలు చేస్తోందని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు దుయ్యబట్టారు. పోస్టల్ బ్యాలెట్‌పై గెజిటెడ్ అధికారి సంతకంతోపాటు స్టాంప్ ఉండాలన్న నిబంధనేదీ లేదన్నారు. ఈసీ ఏదో సడలింపులు ఇచ్చిందని.. దీనివల్ల అక్రమాలు జరుగుతాయనే వాదన అర్థరహితమన్నారు. ఈసీ సడలింపు ఇవ్వలేదు.... నిబంధనలపై క్లారిటీ మాత్రమే ఇచ్చింది. గతానికి భిన్నంగా గెజిటెడ్ అధికారులను ఈసీ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసింది. ఈసీ నియమించిన అధికారులే పోస్టల్ బ్యాలెట్‌ను నిర్ధారిస్తూ సంతకం పెట్టారు. ఈ కారణంగానే అధికారి సంతకం చాలని ఈసీ స్పష్టత ఇచ్చింది. ఇతర రాష్ట్రాల్లోనూ ఇదే నిబంధన అమల్లో ఉంది. వైసీపీ ఓటమికి కారణాలు వెతుక్కునే పనిలో భాగంగానే వైసీపీ ఈ అంశాన్ని రాద్ధాంతం చేయడానికి ప్రయత్నిస్తోంది' అని అశోక్‌బాబు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

### 3న మంత్రుల పేషీలు.. ఛాంబర్ల స్వాధీనం: జీఏడీ

అమరావతి (చైతన్య రథం): మంత్రుల పేషీలు, ఛాంబర్లను జూన్ 3న స్వాధీనం చేసుకుంటామని సంబంధిత కార్యాలయాల సిబ్బందికి సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) గురువారం ఆదేశాలు జారీ చేసింది. సచివాలయం నుంచి తమ అనుమతి లేకుండా ఎలాంటి పత్రాలు, వస్తువులు బయటకు తీసుకెళ్లొద్దని ఆదేశాల్లో పేర్కొంది. ప్రత్యేకించి మంత్రుల పేషీలు, ప్రభుత్వ శాఖల్లోని దస్త్రాలు, కాగితాలను తరలించేందుకు వీల్లేదని స్పష్టం చేసింది. వాహన తనిఖీలు నిర్వహించాల్సిందిగా సచివాలయం భద్రతను పర్యవేక్షించే ఎస్పీఎఫ్ సిబ్బందిని ఆదేశించింది. జూన్ 3న మంత్రుల పేషీలకు తాళాలు వేస్తామని, ఆలోగా వాటిని ఖాళీ చేయాల్సిందిగా జీఏడీ జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొంది.

## చంద్రగిరి డీఎస్పీపై వేటు

అమరావతి (చైతన్య రథం): చిత్తూరు జిల్లా చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ రాజ్‌కుమార్‌ను డీజీపీ కార్యాలయానికి సరెండర్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. చంద్రగిరిలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయంలో జరిగే ఘటనలను ముందస్తుగా పసిగట్టి నిలువరించడం.. తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవడంలో విఫలమైనందుకే యశ్వంత్‌పై చర్య తీసుకున్నట్టు తెలుస్తోంది. రెండు పార్టీల కార్యకర్తలు దాడులు, విధ్వంసాలకు తెగబడుతున్నా నిలువరించే చర్యలు చేపట్టనందుకు పోలీసు శాఖ క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. యశ్వంత్ రాజ్‌కుమార్ మూడు నెలల క్రితమే చంద్రగిరి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. 2019 ఎన్నికల్లో ఇక్కడ రీపోలింగ్ జరిగిన తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంపై ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబర్చలేదని తెదేపా నాయకులు ఆరోపిస్తున్నారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, తెదేపా అభ్యర్థి పులివర్తి నాని మధ్య కొంతకాలంగా వివాదాలు తారస్థాయికి చేరినా పోలీసులు పట్టించుకోలేదన్న వాదన వినిపిస్తోంది. గడిచిన మూడు నెలల్లో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి చెప్పినట్లుగానే డీఎస్పీ చేశారన్నది తెదేపా వర్గీయుల ఆరోపణ. ఎన్నికల రోజు ఘర్షణలను నివారించడంలో పోలీసులు విఫలమయ్యారు. కనీసం తర్వాతైనా ఎమ్మెల్యే చెవిరెడ్డికి.. తెదేపా అభ్యర్థి పులివర్తి నానికి భద్రత కల్పించి, వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తే హత్యాయత్నం జరిగి ఉండేది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## దర్యాప్తు అధికారులను మార్చాలి

**హైకోర్టులో పిన్నెల్లి లంచ్ మోషన్ పిటిషన్**

అమరావతి: ఎన్నికల హింసకు సంబంధించి తనపై నమోదైన కేసులను విచారించే అధికారులను మార్చాలంటూ మాచర్ల వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను అనుమతించిన న్యాయస్థానం విచారణ జరిపింది. దర్యాప్తు అధికారులు తనను కావాలనే టార్గెట్ చేస్తున్నారంటూ లంచ్ మోషన్ పిటిషన్‌లో పిన్నెల్లి పేర్కొన్నారు. ఎమ్మెల్యే వినతిపై శుక్రవారం సాయంత్రానికి నిర్ణయం చెప్పాలని కేంద్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రధానంగా దర్యాప్తు అధికారులతోపాటు ఐజీనీ మార్చాలని పిన్నెల్లి పిటిషన్‌లో కోరారు.

## ఎన్నికల వేళ ప్రవాసాంధ్రుల సేవలు మరవలేనివి

**- టీడీపీ నేతలను కలిసిన పలువురు ప్రవాసాంధ్రులు**



అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం ప్రభుత్వం ద్వారానే రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పలువురు ప్రవాసాంధ్రులు పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, టీడీపీ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ గురజాల మాల్యాద్రి, గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావులను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో టీడీపీ విజయానికి తమ వంతు కృషిచేసిన ప్రవాసాంధ్రులను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొని ఓటేసేందుకు పలువురు ఎన్ఆర్ఐలు చూపించిన చొరవ అభినందనీయమని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్ ఆర్ఐల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీడీపీ నేతలు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేణు జొన్నలగడ్డ, గోపి జొన్నలగడ్డ, శ్రీధర్ విద్యాల తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల వ్యాఖ్యలను ఈసీ సుమోటోగా తీసుకోవాలి

**- డిమాండ్ చేసిన పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్**



పెదకూరపాడు (చైతన్యరథం): వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై తమ ఏజెంట్లకు ఇచ్చిన శిక్షణా కార్యక్రమంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ వ్యాఖ్యానించారు. కౌంటింగ్ సమయంలో అవసరమైతే ఎన్నికల నియమ వాళికి విరుద్ధంగా వ్యవహరించాలని వారి కార్యకర్తలకు సూచించడం దారుణమని... సజ్జల వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం సమోటోగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి కొమ్మాలపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే కాకుండా, తమ కార్యకర్తలను కౌంటింగ్ కేంద్రాల్లో అలజడులు సృష్టించాలని సూచించారని, ఎన్నికల అనంతరం కూడా రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనల వెనుక సజ్జల ఉన్నారని శ్రీధర్ ఆరోపించారు. కౌంటింగ్ వేళ రాష్ట్రంలో ఏలాంటి అల్లర్లు చోటుచేసుకోకుండా ఎన్నికల సంఘం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కోరారు.

## సజ్జలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

***- డిమాండ్ చేసిన తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ యస్వంత్ రెడ్డి***



తిరుపతి (చైతన్యరథం) : ఏపీ ఎన్నికల కౌంటింగ్ రోజున ఆందోళనలను ప్రేరేపించేలా వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, అయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ యస్వంతరెడ్డి అన్నారు. వైసీపీ ఏజెంట్ల సమావేశంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి కౌంటింగ్ ప్రక్రియకు భంగం కలిగించేలా సజ్జల మాట్లాడారని మండిపడ్డారు. గురువారం తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో యస్వంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... సజ్జల రామకృష్ణారెడ్డిపై వెంటనే క్రిమినల్, బెదిరింపు చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఎన్నికల చట్టాలను ధిక్కరించేలా కౌంటింగ్ ఏజెంట్లను ప్రేరేపించడం ద్వారా మోడల్ ప్రవర్తనా నియమావళిని సజ్జల ఉల్లంఘించారని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియకు ముందు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన తీవ్రమైన నేరంగా పరిగణించాలని కోరారు. సజ్జల వ్యాఖ్యలను చూస్తుంటే.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వోద్యోగులను బెదిరించిన ట్లేనని అన్నారు. సజ్జల ప్రకటన రెచ్చగొట్టే విధంగా ఉందని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియకు భంగం కలిగించే ఉద్దేశ్యంతో అతను మోడల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని అన్నారు. వివిధ వర్గాల మధ్య, సమూహాల మధ్య చీలిక, ద్వేషం సృష్టించే ఉద్దేశ్యంతో సజ్జల ఉన్నారన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం ఆయనపై క్రిమినల్ కేసు నమోదుచేయాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు.




# మండుతున్న ఎండలు

## పాటించవలసిన జాగ్రత్తలు



సమ్మర్ హీటెక్కిస్తోంది. వేడి గాలులు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఎండ వేడిమికి జనాలు అల్లాడుతున్నారు. ఉదయం 9 దాటితే చాలు ఉక్కపోత చికాకు తెప్పిస్తోంది. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది. ఈసారి ఎండలు దంచికొడుతుండటంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వేసవిలో మంచినీరే దివ్య ఔషధమని చెబుతున్నారు. ఎండ వేడిమితో శరీరం నుంచి చెమట రూపంలో నీరు ఎక్కువగా బయటకు వెళ్లిపోతుంటుంది. కాబట్టి వడదెబ్బ తగలకుండా, ఎండల నుంచి ఉపశమనం కోసం కొన్ని చిట్కాలు పాటిస్తే సరిపోతుంది.

### పెరుగుతున్న టెంపరేచర్

వేసవికాలం మొదటి నుంచే భానుడు భగభగ మండుతున్నాడు. రోజురోజుకి టెంపరేచర్ పెరిగిపోతోంది. ఇప్పటికే పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. పిల్లలు, వృద్ధులు ఎండ వేడిమిని తట్టుకోలేకపోతున్నారు. అయితే సమ్మర్ హీట్ ను బ్లాస్ట్ చేసి ఉపశమనం పొందాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు వైద్యులు. లేదంటే తలనొప్పి, ఒళ్లు మంట, డీ హైడ్రేషన్ లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు.



### హీట్ నుంచి రక్షణ మంత్రం

ఎండ వేడిమి నుంచి రక్షణ పొందాలంటే.. ప్రధానంగా ఇంటి వాతావరణం చల్లగా ఉండేటట్లు చూసుకోవాలి. రోజుకు కనీసం నాలుగు లీటర్ల వాటర్ తాగటం మంచిది. టైట్ దుస్తులు ధరించకుండా.. వదులుగా ఉండే వస్త్రాలు ఎంచుకోవడం బెటర్. ఇక తగినంత ఉప్పు, నీరు, పోషక విలువలు ఉండేలా ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ కు గురవుతుంటారు. దాని నుంచి బయటపడాలంటే.. మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలి. నిమ్మరసం, మజ్జిగ తాగడం బెటర్. అలాగే పండ్ల జ్యూస్, కొబ్బరి నీళ్ల తాగడం కూడా మంచిదే. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే.. కచ్చితంగా మొఖానికి, తలకు గుడ్డ కట్టుకోవడం మరచిపోవద్దు. అలాగే గొడుగు తీసుకెళ్లడం, కళ్లకు చలువనిచ్చే స్పెక్స్ పెట్టుకోవడం ఉత్తమం.

### వడదెబ్బ.. జాగ్రత్త సుమా!

సమ్మర్ లో వడదెబ్బ చాలా డేంజరస్. వేసవికాలంలో శరీర ఉష్ణోగ్రత గణనీయంగా పెరగడం వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉంది. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ తగలకుండా తప్పించుకోవచ్చు. బయటకు వెళ్లేటప్పుడు కచ్చితంగా వెంట వాటర్ బాటిల్ ఉండేలా చూసుకోండి. క్రమం తప్పకుండా వాటర్ తాగుతూ ఉండండి. వేసవికాలంలో ఆల్కహాల్, సిగరెట్, కెఫీన్ వంటి వాటికి దూరంగా ఉంటే బెటర్. ఎందుకంటే వాటివల్ల శరీర ఉష్ణోగ్రతలు పెరిగే ఛాన్సుంది. ఎండలో ఎక్కువగా తిరుగుతుంటే సూర్యరశ్మి తగిలి వడదెబ్బ తాకే ఛాన్సుంది. దాంతో వాంతులు, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. వెంటనే డాక్టర్లను సంప్రదించడం ఉత్తమం. గుండె సంబంధిత, అధిక రక్తపోటు/ఊపిరితిత్తుల వ్యాధులు, మూత్రపిండ సమస్యలతో బాధపడుతున్నవారు ఎక్కువగా ఎండలో తిరగకపోవడమే బెటర్.






### పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్త

ఎండకాలం ఎవరైనా సరే జాగ్రత్తగా ఉండాల్సిందే. ఇక చిన్నపిల్లల విషయంలో మరికొంత కేర్ తీసుకుంటే మంచిది. అప్పుడే పుట్టిన పిల్లలు, పాలు తాగే వయసున్న పిల్లలకు కచ్చితంగా క్రమం తప్పకుండా తల్లి పాలు ఇవ్వడం బెటర్. వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరిగితే పిల్లల బాడీ టెంపరేచర్ కూడా పెరుగుతుంటుంది. అయితే దాన్ని కంట్రోల్ చేయడం పిల్లల మెదడులో చాలా బలహీనంగా ఉంటుంది. అందుకే పిల్లలకు వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఎండలో ఆడుకోవడం ద్వారా చెమట రూపంలో నీరు బయటకు వెళ్లిపోతుంది. దాంతో శరీరానికి కావాల్సిన లవణాలు కోల్పోయి నీరసానికి గురవుతారు. అందుకే వారికి సాధ్యమైనంత నీళ్లు తాగించడం ఉత్తమం. వాళ్లు ఆటలో పడటంతో నీళ్లపై పెద్దగా ధ్యాస ఉండదు. కానీ, పెద్దవాళ్లే వారిని కనిపెడుతూ మధ్యమధ్యలో నీళ్లు తాగిస్తే మంచిది. ముఖ్యంగా ఆరేళ్ల లోపు పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోండి. వారికి బాడీ టెంపరేచర్ బాగా పెరిగితే ఫిట్స్ వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. వృద్ధుల విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎండ వేడికి వాళ్లు తొందరగా అలసిపోతారు. కొన్ని సందర్భాల్లో వేడి తట్టుకోలేక ప్రాణాలు కోల్పోతుంటారు. వైద్యులను సంప్రదించి ఆహార నియమాలతో పాటు ఇతరత్రా సూచనలు తీసుకోవడం మంచిది.

### చర్మ సంరక్షణ ఇలా..!

సమ్మర్‌లో చర్మం తొందరగా ఎండ వేడికి గురవుతుంది. సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల వల్ల చర్మంపై ముడతలు ఏర్పడే ప్రమాదం ఉంది. దాంతో చర్మ సౌందర్యం దెబ్బతింటుంది. కొన్ని చిట్కాలతో రోజంతా చర్మంపై తేమ ఉండేలా చూసుకోవచ్చు. చర్మం బాగా పొడిబారినప్పుడు సబ్బుతో ఎక్కువ సార్లు కడగవద్దు. కానీ చల్లని నీటితో వీలైనన్ని సార్లు ముఖం కడుక్కుంటే తాజాగా ఉంటుంది. అయితే అన్నింటికంటే ముందు నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల చర్మం దెబ్బతినదు.



పోషక పదార్థాలు ఎక్కువగా లభించే పండ్లు తీసుకోవడం బెటర్. కీరదోస, బీట్‌రూట్, క్యారట్ లాంటి పచ్చి కూరగాయలు కూడా తీసుకోవచ్చు. కొబ్బరి బొండాలు, మజ్జిగ కూడా చర్మ సౌందర్యాన్ని కాపాడటానికి దోహదపడతాయి. వేసవిలో సాధారణంగా ముఖంపై జిడ్డు పేరుకుంటుంది. అయితే ఎండలో తిరిగొచ్చి ఇంటికి వచ్చిన వెంటనే ముఖం కడుక్కోవద్దు. కాసేపాగాక, చల్లటి నీటితో రెండు మూడు సార్లు కడుక్కుంటు ఫ్రెష్ గా కనిపిస్తారు.
అయితే స్క్రబ్బర్‌లను మాత్రం ఉపయోగించకండి. దానివల్ల చర్మం మరింత పొడిబారుతుంది. మొత్తానికి ఈ వేసవికాలపు హీట్ ను కూల్ కూల్ గా మార్చుకోవాలన్నది మీ చేతుల్లోనే ఉంది. అయితే మాగ్జిమమ్ ఉదయం పూట, సాయంత్రం వేళ మీ పనులను చక్కాగా ప్లాన్ చేసుకోండి. మధ్యాహ్నం పూట వీలైనంత వరకు ఇంట్లో ఉంటే మంచిదని వైద్యనిపుణుల సలహా.

# పలకరించిన నైరుతి



## కేరళను తాకిన రుతుపవనాలు - మంచి వర్షాలుంటాయన్న ఐఎండీ

ఢిల్లీ (చైతన్య రథం): వాతావరణ శాఖ చల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు దేశ ప్రధాన భూభాగంలోకి ప్రవేశించినట్లు దేశ ప్రజలకు తీపి కబురు చెప్పింది. గురువారం ఉదయం కేరళను తాకాయని ఐఎండీ అధికారికంగా వెల్లడించింది. లక్షద్వీప్, కేరళలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్లోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపింది. గత కొన్ని రోజులుగా పలు రాష్ట్రాల్లో రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేళ ఐఎండీ ప్రకటన ప్రజలకు ఊరట కల్పించినట్లయ్యింది. దేశంలో 52శాతం నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమినుంచి ఏకంగా 40 శాతం దిగుబడి వస్తోంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇక, ఈ ఏడాది లానినా అనుకూల పరిస్థితులు, భూమధ్యరేఖ వద్ద పసిఫిక్ మహాసముద్రం చల్లబడడం ఆగస్టు-సెప్టెంబరు నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున ఈ రుతుపవనాల సీజన్లో సాధారణంకంటే ఎక్కువ వర్షం కురుస్తుందని గత నెలలో ఐఎండీ అంచనా వేయడం తెలిసిందే. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు వినా.. దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణంకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. 1951 నుంచి 2023 వరకు ఎల్నినో తర్వాత లానినా వచ్చిన సందర్భాల్లో భారత్లో తొమ్మిదిసార్లు మంచి వర్షాలు కురిశాయని తెలిపింది. అందుకు అనుగుణంగానే ఈ ఏడాదీ రుతుపవనాల కదలిక ఉందని ఐఎండీ వివరించింది.

### కేరళ, ఈశాన్య రాష్ట్రాలకు ఒకేసారి..

గురువారం ఉదయం కేరళ తీరాన్ని రుతుపవనాలు, అటు ఈశాన్య భారతంలోనూ పలు ప్రాంతాలకు విస్తరించాయని ఐఎండీ చెబుతోంది. సాధారణంగా రెండుచోట్లా వేర్వేరు రోజుల్లో రుతుపవనాలు ప్రవేశించాల్సి ఉండగా.. ఈ ఏడాది ఒకే సమయంలో జరిగింది. ఈ అరుదైన సందర్భానికి కారణమేంటో రేమాల్ తుపాను అంటున్నారు. సాధారణంగా జూన్ 1న నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. తర్వాత జూన్ 5నాటికి అరుణాచల్ప్రదేశ్, త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, మిజోరం, మణిపూర్, అస్సాం రాష్ట్రాలకు చేరుకుంటాయి. అయితే, ఈసారి రుతుపవనాల ఆగమనం సమయంలోనే బంగాళాఖాతంలో రేమాల్ తుపాను ఏర్పడింది. ఇది రుతుపవనాల గమనాన్ని బలంగా లాగిందని, అందుకే నిర్ణీత సమయానికి ముందుగానే అవి ఈశాన్య రాష్ట్రాలకు చేరుకున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 2017లోనూ ఇలాంటి అరుదైన సందర్భమే చోటుచేసుకుంది. అప్పుడూ రుతుపవనాల ఆగమనానికి కొద్దిరోజుల ముందు బంగాళాఖాతంలో 'మోరా తుపాను' ఏర్పడింది. దీంతో ఒకే సమయంలో కేరళ, ఈశాన్య రాష్ట్రాలను 'నైరుతి' తాకింది. రుతుపవనాల ప్రభావంతో కేరళలోని పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. అటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు పడుతున్నాయి. రానున్న కొద్ది రోజుల్లో ఇవి తెలుగు రాష్ట్రాలకు విస్తరించనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

## డ్రాగన్ కవ్వింపులు..

# సరిహద్దులో ఫైటర్ జెట్లు మోహరింపు

ఢిల్లీ: పొరుగుదేశం చైనా కవ్వింపు చర్యలకు దిగింది. గతంలో భారత్లోని అరుణాచల్ప్రదేశ్, అక్సాయ్ చిన్ ప్రాంతాలను తమ దేశంలో భాగంగా చూపుతూ స్టాండర్డ్ మ్యాప్ను విడుదల చేసిన డ్రాగన్.. తాజాగా రాడార్లకు చిక్కకుండా, లక్ష్యాలను ధ్వంసం చేయగల అధునాతన జే-20 ఫైటర్ జెట్లను సిక్కిం సమీపంలోని భారత్- చైనా సరిహద్దుకు 150 కి.మీ. దూరంలో మోహరించింది. ఈమేరకు జియో స్పేసియల్ ఇంటెలిజెన్స్ వ్యవహారాలను పరిశీలించే 'ఆల్ సోర్స్ అనాలసిస్' సంస్థ సేకరించిన సమాచారంలో స్పష్టమైంది. మే 27న సంబంధిత సంస్థ శాటిలైట్ ద్వారా సేకరించిన చిత్రాలు మరింత బలం చేకూరుస్తున్నాయి.



ఆల్సోర్స్ అనాలసిస్ విడుదల చేసిన ఫొటోలను పరిశీలిస్తే.. షిగేట్సే మిలటరీ విమానాశ్రయంలో చైనా ఎయిర్ ఫోర్స్కు చెదిన 6 జే-20 ఫైటర్ జెట్లు లైన్లో ఉన్నాయి. వాటిని ప్రయోగిస్తే భారత్ సరిహద్దులోని కొన్ని లక్ష్యాలను ఛేదించడం చైనాకు తేలిక. దీనిపై భారత వైమానికదళం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. అయితే, ఫైటర్ జెట్లను మోహరించినట్లు మాత్రం తెలిసినట్లు సమాచారం. జే-20 స్టెల్త్ ఫైటర్ జెట్లు చైనాలోనే అత్యంత అధునాతనమైనవి. వీటిని ప్రధానంగా చైనా తూర్పు ప్రావిన్స్లో వాడుతారు. తాజాగా టిబెట్కు దగ్గరగా వీటిని మోహరించడంపై పలు అనుమనాలు వ్యక్తమవుతున్నాయి. ఘర్షణ పరిస్థితులు తలెత్తితే వాటిని భారత్పై ప్రయోగించేందుకు సిద్ధంగా ఉంచినట్లు సమాచారం.

అయితే, వాటిని సమర్థంగా తిప్పికొట్టేందుకు భారత్ దగ్గర 36 రఫేల్ యుద్ధ విమానాలు ఉన్నాయి. వీటిలో 8 విమానాలు ప్రస్తుతం అమెరికా ఎయిర్ఫోర్స్తో కలిసి సంయుక్త విన్యాసాలు నిర్వహించేందుకు అలస్కాకు వెళ్లాయి. షిగేట్సే విమానాశ్రయం పశ్చిమబెంగాల్లోని హసీమరా నగరానికి కేవలం 290 కి.మీ.కంటే తక్కువ దూరంలో ఉంది. ఇక్కడే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బేస్ క్యాంప్ ఉంది. ప్రస్తుతం 16 రఫెల్ యుద్ధ విమానాలు అక్కడే ఉన్నాయి. ఒకవేళ చైనా అనూహ్య దాడికి పాల్పడినా.. భారత్ ఎదురుదెబ్బ తీసేందుకు సిద్ధంగానే ఉంది. ఇలా చైనా జే-20 జెట్లను మోహరించడం తొలిసారి కాదు. భారత్ను కవ్విస్తూ 2020- 2023 మధ్య కాలంలో పలుమార్లు యుద్ధ విమానాలను అక్కడ నిలిపింది. అయితే, ఇంత పెద్దమొత్తంలో మోహరించడం మాత్రం ఇదే ప్రథమం.

# రైల్వే అధికారుల మధ్య గొడవ..

## - గంటన్నర పాటు ఆగిన రైళ్లు



స్టేషన్ మాస్టర్, ఉద్యోగి మధ్య చోటుచేసుకున్న ఘర్షణ.. రైళ్ల రాకపోకల్లో తీవ్ర అంతరాయానికి దారితీసింది. వందేభారత్ సహా పలు రైళ్లు దాదాపు గంటన్నర పాటు నిలిచిపోయాయి. వారణాసి రైల్వే జంక్షన్లో ఈ ఘటన ఇటీవల చోటుచేసుకున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన రైల్వే ఉన్నతాధికారులు దర్యాప్తు చేపట్టి బాధ్యులపై చర్యలకు ఉపక్రమించారు.

వారణాసి జంక్షన్లో పని చేస్తున్న ఎలక్ట్రికల్ సిగ్నల్ నిర్వాహకుడు షెహజాద్.. 'అక్కడి సెక్షన్ డిజిటల్ యాక్సిల్ కౌంటర్ లోని రీసెట్ బాక్స్ను తెరిచేందుకు యత్నించాడు. అయితే, సరైన అనుమతి లేకుండా దాన్ని తెరిచేందుకు కుదరదని స్టేషన్ మాస్టర్ వారించాడు. తొలుత వాగ్వాదంతో మొదలై.. చివరకు తీవ్ర ఘర్షణకు దారితీసింది.

ఈక్రమంలో షెహజాద్ తనపై రాయితో దాడి చేశాడని, దీంతో తల, భుజానికి తీవ్ర రక్తస్రావం అయినట్లు స్టేషన్ మాస్టర్ ఆరోపించారు. కొద్దిసేపు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయానని, అందుకే రైళ్లను ఆపరేట్ చేయడం సాధ్యం కాలేదని ఉన్నతాధికారులకు ఇచ్చిన స్టేట్మెంట్లో పేర్కొన్నాడు. సిగ్నల్ ఆపరేటర్ మాత్రం.. ఆయనే తనతో అమర్యాదగా ప్రవర్తించడంతోపాటు అసభ్య పదజాలంతో దూషించాడని ఆరోపించాడు. దీనిపై ముగ్గురు ఉన్నతాధికారులతో రైల్వేశాఖ దర్యాప్తు-జరిపి ఓ నివేదిక రూపొందించింది.

వారణాసి రైల్వేజంక్షన్లో మే 28న సాయంత్రం 7.30 గంటల సమయంలో విధులు నిర్వర్తిస్తోన్న స్టేషన్ మాస్టర్, ఎలక్ట్రిక్ సిగ్నల్ నిర్వాహకుడి మధ్య ఈ వివాదం చోటుచేసుకుంది. దీంతో ఈ జంక్షన్ మీదుగా వెళ్లే అనేక రైళ్లపై ప్రభావం పడింది. పట్నా వందే భారత్ ఎక్స్ప్రెస్, బనారస్- బక్సర్ మెమూ ప్యాసింజర్, ఎర్నాకులం సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, వారణాసి మెమూ ఎక్స్ప్రెస్, పట్నా కాశీ జనశతాబ్ది ఎక్స్ప్రెస్ రైళ్లు సమీప స్టేషన్లలో నిలిచిపోయాయి.

## అనారోగ్యమైతే.. ప్రచారమేలా చేశారో?


# కేజ్రీవాల్ బెయిల్ అభ్యర్థనకు ఈడీ నో




ఢిల్లీ: మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గురువారం రెగ్యులర్ బెయిల్ కోసం ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. అలాగే వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిలును పొడిగించాలంటూ మరో పిటిషన్ వేశారు. వీటిపై జరిగిన వాదనల్లో భాగంగా ఆయన అభ్యర్థనలను ఈడీ వ్యతిరేకించింది. ఎన్నికలవేళ విస్తృత ప్రచారం నిర్వహించకుండా ఆయన ఆరోగ్యమేమీ అడ్డంకిగా మారలేదని వెల్లడించింది. మనీ లాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్ అరెస్టయిన సంగతి తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానం షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరుచేసింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిలును మరో ఏడు రోజులపాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఇటీవల సుప్రీంను కోరారు. జూన్ 9న జైలుకు వెళ్లి లొంగిపోతానని పేర్కొన్నారు. అయితే పిటిషన్ లిస్టింగును బుధవారం సుప్రీం రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లేందుకు ఆయనకు స్వేచ్ఛ ఉందని, అందుకే పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని వెల్లడించింది. దాంతో తాజాగా ఆయన ఢిల్లీ కోర్టుకు వెళ్లారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం బెయిల్ విషయంలో శనివారానికి స్పందన తెలియజేయాలని ఈడీని ఆదేశించింది.

# జమ్ములో లోయలోపడ్డ బస్సు..

## - 22 మంది దుర్మరణం



జమ్ము: జమ్ముకశ్మీర్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. జమ్ము-పూంచ్ రహదారిపై బస్సు అదుపుతప్పి లోయలో పడటంతో భారీ ప్రాణనష్టం సంభవించింది. 22 మంది మృతి చెందారని, 40మంది గాయపడ్డారని అధికారులు వెల్లడించారు. 'ఉత్తర్ప్రదేశ్లోని హత్రాస్ నుంచి ప్రయాణికులతో బయల్దేరిన బస్సు, జమ్ములోని అఖ్నూర్ ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. జమ్ము- పూంఛ్ రహదారిపై అదుపుతప్పి లోయలో పడిపోయింది' అని వెల్లడించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. గాయపడిన వారిని అఖ్నూర్లోని ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తీవ్ర విచారం వ్యక్తంచేశారు. 'ఈ ఘటన తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు.


వైసీపీ అంతం
4 రోజులు